క్లుప్తంగా

1వ తేదీనే పింఛన్ల పంపిణీ



దాచేపల్లి : మండల వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెల్లవారుజాము నుంచే లబ్ధిదారులకు పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమం వలంటీర్లు నిర్వహించారు. మంచు కురుస్తున్నా లబ్ధిదారుల ఇంటి వద్దనే నేరుగా పింఛన్ నగదు అందజేశారు. 1వ తేదీనే పింఛన్ నగదు అందటం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా 10,494 పింఛన్లకు గాను రూ.2,92,40,750 నగదును ప్రభుత్వం విడుదల చేసింది.

90 శాతం పూర్తి

పిడుగురాళ్లరూరల్: పిడుగురాళ్ల పట్టణంలో 1వ తేదీ ఉదయాన్నే వలంటీర్లు చలిని సైతం లెక్క చేయకుండా పింఛన్ పంపిణీ చేశారు. పట్టణంలోని 33 వార్డులు, 17 సచివాలయాల పరిధిలో ప్రతి వలంటీర్ లబ్ధిదారులకు ఉదయాన్నే తలుపు తట్టి రూ.2,750 పింఛన్ నగదును అందించారు. ఇప్పటి వరకు సుమారు 90 శాతం పింఛన్ పంపిణీ పూర్తయిందని, మిగిలిన వారికి కూడా 2వ తేదీ ఉదయం కల్లా పూర్తి చేస్తామని అధికారులు తెలియజేశారు.

జై బీసీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సింగరయ్య యాదవ్

దాచేపల్లి : జై బీసీ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా దాచేపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత జంగాల సింగరయ్య యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జై బీసీ అసోసియేషన్ జాతీయ చైర్మన్ కస్తూరి గోపాల కృష్ణ నుంచి సింగరయ్య యాదవ్‌కి శుక్రవారం నియామక ఉత్తర్వులు అందాయి. బీసీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సింగరయ్య యాదవ్ చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలకు ఫర్నిచర్ అందజేత



దాచేపల్లి : జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధికి సహకరిస్తామని సాగర్ సిమెంట్స్ ప్లాంట్ హెడ్ బిక్షారెడ్డి అన్నారు. మండలంలోని గామాలపాడు జెడ్పీ హైస్కూల్‌కు సాగర్ సిమెంట్స్ ఆధ్వర్యంలో రూ.1.50 లక్షల విలువ చేసే ఫర్నిచర్, కంప్యూటర్స్, ఇతర సామగ్రి శుక్రవారం అందజేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం అభివృద్ధి చేయటం అభినందనీయమని బిక్షారెడ్డి చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు గతంలో అధ్వానంగా ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వేలకోట్లతో ఆధునీకరించిందన్నారు. కార్యక్రమంలో జీఎం సత్యసాయి, ప్రతినిధి రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిశు ఆధార్ కేంద్రం ఏర్పాటు



గురజాల : శిశు ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి చిన్నారులకు ఆధార్ కార్డులను నమోదు చేశారు. స్థానిక పెట్రోలు బంక్ నందు గల అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో పుట్టిన చిన్నారులకు ఆధార్ నమోదు చేయడం జరుగుతుందని పులిపాడు సీఎస్‌సీ సెంటర్ నిర్వాహకుడు ఎల్ అమరయ్య తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో పది మంది ఆధార్ లేని చిన్నారులు ఉంటే ఆ ప్రాంతంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు.

పశర్లపాడు సర్పంచ్‌గా షేక్ హస్సాన్ ప్రమాణస్వీకారం

రెంటచింతల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారని పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల పార్టీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి, యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి పశర్లపాడు గ్రామ సర్పంచ్‌గా షేక్ హస్సాన్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ చౌడేశ్వరి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి, దుర్గి మార్కెట్ యార్డు డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ సీతారామి రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పెద్ద లచ్చిరెడ్డి, లింగారెడ్డి, లక్ష్మమ్మ, ఎంపీటీసీ చంద్రమ్మ, పార్టీ నేతలు బిక్కన్‌వలి, వెంకటరెడ్డి, శ్రీను, అంకిరెడ్డి, నాగరాజు, హరి నాయక్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో ఈ నెల 2వ తేదీన జరగనున్న అంకాలమ్మతల్లి దేవాలయంలో శిలావిగ్రహ పునఃప్రతిష్ఠామహోత్సవంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, వాస్తుపూజ, వాస్తుహోమం, అగ్నిప్రతిష్ఠాపన, పంచామృతస్నపన, పంచ గంగాధివాసం, సాయంత్రం ప్రభూత బలిహరణ, ధాన్యాధివాసం, శాంతిహోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

సంక్షేమ పథకాలే సీఎం జగనన్నకు శ్రీరామ రక్ష

యువజన ప్రధాన కార్యదర్శి పీవీఆర్



పశర్లపాడులో మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్‌లను ఆవిష్కరిస్తున్న పీవీఆర్



సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు



పొందుగలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

పశర్లపాడు(రెంటచింతల): తన సుదీర్ఘ పాదయాత్ర, సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో 99.5 శాతం అమలుచేస్తూ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే సీఎం జగనన్నకు శ్రీరామ రక్ష అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్ అవసరం ఎందుకు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పశర్లపాడు గ్రామంలోని సచివాలయం వద్ద పార్టీ నేతలతో కలసి జగనన్న సంక్షేమ పథకాల లబ్ధిబోర్డును ఆవిష్కరించి, పార్టీ జండాను ఎగురవేసి, వలంటీర్లకు ప్రచారకిట్‌లను పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం జగన్ ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించి ఆపు బాబు నాటకం- జగనే మా నమ్మకం అంటూ ప్రచారం చేయాలన్నారు. సీఎం జగన్ తన సుపరిపాలనలో ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి చేసిన కృషిని వివరించాలన్నారు. ఎన్ని కష్టాలు వచ్చిన అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలను చెప్పిన సమయానికి అమలుచేస్తున్న జగనన్నకు మద్దతుగా నిలిచి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ షేక్ హస్సాన్, ఎంపీపీ చౌడేశ్వరి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి, దుర్గి మార్కెట్ యార్డు డైరెక్టర్ వెన్నా వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మి సీతారామిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు పమ్మి పెద్ద లచ్చిరెడ్డి, వెన్నా లింగారెడ్డి, ఎంపీటీసీ చంద్రమ్మ, పార్టీ నేతలు ఎస్‌కే బిక్కన్‌వలి, సీహెచ్ వెంకటరెడ్డి, పమ్మి శ్రీను, ఎం.అంకిరెడ్డి, ఎ.వెంకటేశ్వర రెడ్డి, ఎ.నాగరాజు, ఎస్.హరి నాయక్, సీహెచ్ రామయ్య, గొట్టం భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్‌కే ప్రజల మద్దతు

దాచేపల్లి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందని సర్పంచ్ షేక్ ఇమామ్‌వలి అన్నారు. మండలంలోని పొందుగల గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. తమ సంపూర్ణ మద్దతు మళ్లీ జగన్‌కే ఉంటుందని ప్రజలకు చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇమామ్‌వలి మాట్లాడుతూ...సీఎం జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని, ఈ పథకాల ద్వారా ప్రజలు ఆర్థికాభివృద్ధిని సాధిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తండా బుడేసా, నాయకులు ఆవుల సైదులు, ముడి విక్టర్‌పాల్, తండా జిలానీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీలను తలెత్తుకునేలా చేసిన సీఎం జగన్

పిడుగురాళ్లరూరల్: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను తలెత్తుకునేలా చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. పట్టణంలోని 12వ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ బాటలోనే గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వార్డులను అభివృద్ధి చేయటం, వారు సామాజికంగా ఎదగాలని పరితపిస్తున్నారని, రాజకీయంగా వారి ఎదుగుదలలో తన పాత్ర ఉండేలా వారికి గుర్తింపు తెచ్చారన్నారు. కౌన్సిలర్ సురేంద్ర మాట్లాడుతూ.. సామాజికంగా వెనుకబడిన ప్రాంతంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అందించారన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, జేసీఎస్ కన్వీనర్ జూలకంటి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు జడ సురేంద్ర, కత్తెరపు వాసుదేవరెడ్డి, కొత్త పద్మజ, కోఆప్షన్ సభ్యులు పిల్లి ప్రేమానందం, వైఎస్సార్‌సీపీ నాయకులు నేలటూరి బాలరాజు, గొట్టిముక్కల పవన్‌రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ చీదేళ్ల కృష్ణ, నేలటూరి అనిల్, కార్యకర్తలు, గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో నవరత్నాల వెలుగులు

మాచర్ల రూరల్: నవరత్నాల పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉందామని మండల పార్టీ నాయకులు బూడిద శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం మండలంలోని కొప్పునూరు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల చెంతకే పాలనను తీసుకు రావటమే కాకుండా కార్పొరేట్ స్థాయిలో సేవలందిస్తున్న సీఎం జగన్ మళ్లీ కావాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు మండ్లి పెద మల్లుస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు అప్పిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శేరెడ్డి వీరారెడ్డి, సర్పంచ్‌లు నోముల కృష్ణ, ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, గొర్రె పెంపకందారుల జిల్లా చైర్మన్ బూడిద సైదులు, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, కొప్పుల హనిమిరెడ్డి, బ్రహ్మం నాయక్, మేరి, తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా మార్మోగుతున్న మా నమ్మకం నువ్వే జగన్



ముటుకూరులో పార్టీ జెండాను ఆవిష్కరణ



కోలగుట్లలో సంక్షేమ బోర్డు ఆవిష్కరణ

దుర్గి: మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగుతుంది. శనివారం ముటుకూరు, కోలగుట్ల, అడిగొప్పల గ్రామాలలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆయా వర్గాల ప్రజలు పొందిన లబ్ధిని వివరించారు. ముటుకూరు సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సచివాలయం ఆవరణలో సంక్షేమ బోర్డును పార్టీ నేతలు ఆవిష్కరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి జై జగన్ జై జై పీఆర్కే అంటూ నినాదాలు చేశారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసూరి శంకర్, జెడ్పీటీసీ సభ్యులు శెట్టిపల్లి యలమంద, సర్పంచి గొంది నాసరయ్య, పీఏసీఎస్ చైర్మన్ కటకం రామారావు, ఎంపీటీసీ పసుపులేటి వెంకట రామయ్య, పార్టీ కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయి, జేసీఎస్ కన్వీనర్ బొబ్బ సీతారామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తోటకూర నాగేశ్వరరావు, జూస్తి రామ్మూర్తి, కేశంశెట్టి పెద్ద అంజయ్య, పుట్టా మారుతి, పులిమెల మాణిక్యం, లింగ గురవయ్య, కొప్పాల శివకేశవరెడ్డి, రామిశెట్టి బాబురావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ మహ్మద్ హుస్సేన్

మాచర్ల: భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ఎంతో గొప్పదని, అన్ని వర్గాలను గౌరవించి ముందు కెళ్తూ ప్రజల హక్కులను పరిరక్షించే విషయంలో ముందంజలో ఉంటుందని మాచర్ల తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం చక్రధర్ డిగ్రీ, పీజీ కళాశాలలో పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో తహసీల్దార్, వివిధ శాఖాధికారులు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం, ఓటర్ల చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఉమామహేశ్వరరెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

ఓటు నమోదుకు స్పెషల్ కాంపెయిన్

గురజాల : రెండు రోజుల పాటు స్పెషల్ కాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ మీసాల దానియేలు అన్నారు. శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు ప్రతి పోలింగ్‌స్టేషన్‌లో బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారన్నారు. పోలింగ్ బూత్‌లలో కొత్తగా ఓటర్ నమోదు, మరణించిన వారి ఓటు తొలగించడం, ఓటర్ల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఓట్ల పరిశీలనకు స్పెషల్ డ్రైవ్

మాచర్ల రూరల్: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పన, ఉన్న ఓట్ల పరిశీలనకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2024 స్పెషల్ సమ్మరీ రీజనల్‌లో భాగంగా 2, 3 తేదీలలో బీఎల్‌వోల నేతృత్వంలో సంబంధిత పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ డ్రైవ్ చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని ఓటర్లందరూ మీ ఓటును జాబితాలో పరిశీలించుకోవటమే కాకుండా 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ షేక్ బాషా, ఆర్‌ఐలు ఫణీంద్ర, నిమ్మల శ్రీనివాసరావులున్నారు.

నేడు, రేపు ఓటు నమోదుకు ప్రత్యేక క్యాంపులు

దుర్గి: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఉన్న 49 పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాలలో ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి జి.రమేష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. మండల కేంద్రం దుర్గిలో పాటు వివిధ గ్రామాలలో పోలింగ్ స్టేషన్‌లో బీఎల్‌వోలకు ఓటు నమోదు, ఓట్ల తొలగింపు, సవరణలకు సంబంధిత వివరాలను అందజేయవచ్చని తెలిపారు. మండల పరిధిలోని ఓటర్లు ఈ అవకాశాన్ని ఉపయోగించాలన్నారు.

క్రీడల్లో రాణించాలి



దాచేపల్లి : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు ప్రతిభ కనబర్చాలని ప్రత్యేక అధికారి, డీపీవో భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆడుదాం ఆంధ్రా నిర్వహణలో భాగంగా సచివాలయాలకు క్రికెట్ కిట్లు, షటిల్ బ్యాట్స్, బాల్స్‌ను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం చేపట్టారని, ప్రతిభవంతులైన క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీడీవో శోభారాణి, ఎంఈవో పినాకపాణి, ఈవోపీఆర్డీ జోషిబాబు, పంచాయతీ కార్యదర్శి నాగెండ్ల రత్నం పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో ఈ నెల 2వ తేదీన జరగనున్న అంకాలమ్మతల్లి దేవాలయంలో శిలావిగ్రహ పునఃప్రతిష్ఠామహోత్సవంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, వాస్తుపూజ, వాస్తుహోమం, అగ్నిప్రతిష్ఠాపన, పంచామృతస్నపన, పంచ గంగాధివాసం, సాయంత్రం ప్రభూత బలిహరణ, ధాన్యాధివాసం, శాంతిహోమం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

ఎడ్ల బండ లాగుడు పోటీలు ప్రారంభం



ఎడ్ల పందేలు ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

దుర్గి: మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో వేంచేసి ఉన్న హరిహర బాల నాగేంద్రస్వామి వారి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా శుక్రవారం తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ ఒంగోలు జాతి వృషభ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. క్రమం తప్పకుండా ధర్మవరం గ్రామంలో ఎడ్ల బలప్రదర్శన నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. మొదటి రోజు జూనియర్ విభాగం పోటీలను నిర్వహించారు. 15నిమిషాల వ్యవధిలో గుంటూరుకు చెందిన సోమిశెట్టి ఆంజనేయులు ఎడ్లు 2621 అడుగుల దూరాన్ని లాగి మొదటి స్థానంలో నిలిచాయి. తెలంగాణకు చెందిన డిరోహనీబాబు ఎడ్లు 2530 అడుగుల దూరంతో ద్వితీయ స్థానంలో, నాదెళ్ళవారిపాలెం గ్రామానికి చెందిన కాకర్ల సురేష్‌బాబు ఎడ్లు 2264 అడుగులతో తృతీయంలో, బల్లికురవ మండలానికి చెందిన గణేష్ ఎడ్లు 1905 అడుగులు దూరాన్ని లాగి నాలుగో స్థానంలో నిలిచాయి. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొమ్మారెడ్డి చలమారెడ్డి, వెలిదండి గోపాలు, శెట్టిపలి యలమంద, కొత్త వెంకటేశ్వర్లు, ఏసూరి శంకర్, ఉన్నం పెద్దబ్బాయి, జి.వెంకటరెడ్డి, కటకం శ్రీనివాస్, జానకి రాము, కటకం చిన ఎంకటయ్య, తోటకూర నాగేశ్వరరావు, పసుపులేటి వెంకటరామయ్య, షేక్ రహంతుల్లా, పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మిరపలో వేరుకుళ్లు తెగులుకు సస్యరక్షణ



నకరికల్లు/రాజుపాలెం: వర్షాభావ పరిస్థితుల కారణంగా భూమిలో వేడిపెరిగి మిరపలో వేరుకుళ్లు తెగులు వస్తుందని ఉద్యాన అధికారి డి.నవీన్‌కుమార్ తెలిపారు. నకరికల్లు, రాజుపాలెం మండలాల్లోని గ్రామాల్లో మిర్చిపంటను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం డ్రైరూట్ రాట్ తెగులు మిర్చిని ఆశిస్తుందన్నారు. దీనివలన పంటనష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. వేరుకుళ్లు తెగులు నివారణకు రెడోమిల్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి మొక్క పాదళ్లలో పోసి నివారించుకోవచ్చని తెలిపారు. ఆయా మందులను నిర్ణయించిన మోతాదు మేరకే వినియోగించి వేరుకుళ్ల నుంచి మిర్చిపంటను కాపాడుకోవాలని రైతులకు సూచించారు. తెల్లదోమ నివారణకు పసుపు అట్టలను పెట్టుకోవాలని సూచించారు. పత్తిపంట కాలం ముగిసిన రైతులు పత్తిని తీసివేయడం వలన తెల్లదోమను నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి



టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ పీఆర్కే

- అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరిక
- పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం
- ప్రభుత్వ విప్ పీఆర్కే

వెల్దుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న బృహత్తర అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, గ్రామ సర్పంచి చపారపు లచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో మండలంలోని శిరిగిరిపాడుకు చెందిన ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన దమ్ము పెద శ్రీనివాసరావు, దమ్ము వెంకటేశ్వర్లు, బత్తుల ఆంజనేయులు, చింత మళ్ళ ఆంజనేయులు, మెడబలిమి సుబ్బారావు, కొండా గురవయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, దమ్ము వెంకటాచలం, కోటకొండ కోటేశ్వరరావు, పెయ్యేటి ఆశోక్‌తో పాటు మరో 15 కుటుంబాల వారు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ సీఎం జగన్ బడుగు, బలహీన వర్గాల పట్ల అభిమానంతో వారి అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. నవరత్నాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి కుటుంబాలలో సంతోషాలు నింపారన్నారు. జగన్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు జరుగుతున్నాయన్నారు. పార్టీలో చేరిన వారికి అన్ని విధాలా సహకరిస్తానన్నారు. సీఎం జగన్‌కు అందరం మద్దతుగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నామన్నారు. టీడీపీలో పనిచేసినప్పటికీ తగిన గుర్తింపు లభించ లేదన్నారు. సీఎం జగన్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ఆట్లూరి లక్ష్మారెడ్డి, లింగాల రాఘవాచారి, నాగరాజు, అలుగుమల్లి అంజిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగా రాష్ట్ర జట్టుకు కస్తూర్బా విద్యార్థిని



రాష్ట్ర యోగా జట్టుకు ఎంపికైన చందును అభినందిస్తున్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి

మిట్టగుడిపాడు(రెంటచింతల): యోగ సాధనతో మానసిక, శారీరక ఆరోగ్యం పెంపొందించుకుని కాపాడుకోవచ్చని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, ఎంపీడీఓ యార్ల మహాలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని మిట్టగుడి పాడు గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బి.చందును రాష్ట్ర అండర్-14 యోగా జట్టుకు ఎంపిక చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జయంతి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో రాష్ట్ర యోగా జట్టుకు ఎంపికైన చందుకు, యోగా టీచర్ కళ్యాణిలకు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, ఎంపీడీఓ యార్ల మహాలక్ష్మి వారిని దుశ్శాలువలతో సన్మానించి, అభినందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ గొట్టం వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు తదితరులున్నారు.

ముస్లిం మైనార్టీల ఆర్థికాభివృద్ధికి వైఎస్సార్‌సీపీ కృషి

ప్రభుత్వ విప్ పీఆర్కే



కంభంపాడు గ్రామంలో భూమి పూజ చేస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల రూరల్: ముస్లిం మైనార్టీల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి, వారి కుటుంబాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కంభంపాడు గ్రామంలో రూ.10 లక్షలతో మసీదు ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో మొదటి నుంచి తమ కుటుంబానికి అండదండగా ఉంటూ తన కుడి భుజంగా ఉండే ముస్లిం సోదరుల సంక్షేమానికి, వారి కుటుంబానికి తాను ఎప్పుడూ అండగా ఉండి వారి ఋణం తీర్చుకుంటానని, మాచర్ల పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా అందరూ కలిసి ప్రార్థన నిర్వహించుకునే ఈద్గా నిర్మాణానికి రూ.35 లక్షలు సొంత నిధులు అందించి పూర్తి చేశామని, విద్యుత్, నీటి వసతితో పాటు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. రెంటచింతల, కారెంపూడి, దుర్గి, వెల్దుర్తి, మాచర్ల మండలాలలోని మసీదులు, షాదీఖానాలకు లక్షలాది రూపాయల నిధులు అందించి వారి సంక్షేమానికి పాటుపడుతున్నట్లు చెప్పారు. పార్టీలు, మతాలకతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్‌కు మరోమారు అండగా నిలబడి వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. గ్రామంలో మసీదు ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.10 లక్షలు అందించిన ఎమ్మెల్యే పీఆర్కేను గ్రామ పెద్దలు, ముస్లిం మత పెద్దలు, యువత, కార్యకర్తలు గుర్రంపై పుర వీధుల్లో ఊరేగిస్తూ జై జగన్, జై జై పీఆర్కే అన్న నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరికట్ల చంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, కె.రామస్వామి, లక్ష్మయ్య, పి.బుగ్గమల్లారెడ్డి, డి.వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, పి.నాసరయ్య, కె.వీరేంద్ర, బుజ్జి, ఫ్రాంక్లిన్, కె.వెంకయ్య రమణ, పి.వెంకటేశ్వర్లు, కె.రంగయ్య, ఎస్ నరసింహం, సత్యం, సైదులు, మస్తాన్, హిమాంవలి, యర్రబ్బాయ్, వలి తదితరులున్నారు.

బయో టాయిలెట్ ప్రారంభం



మోడల్ బయో టాయిలెట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీటీసీ కాంతారావు

వెల్దుర్తి: మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో వాటర్ ఎయిడ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మోడల్ బయో టాయిలెట్‌ను ఎంపీటీసీ సభ్యుడు పేరుపోగు కాంతారావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాటర్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో బయో టాయిలెట్‌ను నిర్మించటం సంతోషకరమన్నారు. వాటర్ ఎయిడ్ బ్లాక్ కో ఆర్డినేటర్ మాడబోయిన గురుప్రసాద్ మాట్లాడుతూ ఈ టాయిలెట్ 3 నుంచి 4 రోజులలో నిర్మాణం పూర్తవుతుందన్నారు. విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్‌పర్సన్ సుశీల, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, వాటర్ ఎయిడ్ ఇండియా సభ్యులు పాల్గొన్నారు.

లింగ వివక్షపై అవగాహన

రాజుపాలెం: మగ పిల్లలను, ఆడ పిల్లలను తల్లిదండ్రులు సమాన దృష్టితో చూడాలని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని గణపవరంలో జెండర్‌పై అవగాహన సమావేశం శుక్రవారం నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరిచంద్రమౌళి, సర్పంచ్ బి.నాగమల్లేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మహంకాళమ్మ, సీసీ కె.విజయమ్మ, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.